మృతుడు ప్రవీణ్ పిల్లలను ఓదార్చి ధైర్యం చెబుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

అధైర్య పడొద్దు.. పిల్లల చదువుల బాధ్యత నాదే

మాజీ మంత్రి దయాకర్‌రావు .. బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, మే 23 : ''తండ్రి లేని బాధ చెప్పలేనిది.. అధైర్య పడొద్దు..పిల్లల బాధ్యత నాదే.. ధైర్యం కోల్పోకుండా లక్ష్యంతో చదవండి'' అని.. పిల్లలకు, కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భరోసా ఇచ్చారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నేత, మాజీ జడ్పీటీసీ శ్రీరాం సుధీర్‌జ్యోతిర్మయి సోదరుడు శ్రీరాం ప్రవీణ్ ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. శుక్రవారం ప్రవీణ్ కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. పిల్లల చదువు కోసం వెంటనే ఫోన్‌లో తెలిసిన కళాశాల యాజమాన్యాలతో మాట్లాడారు. వారికి కావలసిన సీటు ఇచ్చి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు చూసుకోవాలని సూచించారు. ఇందుకు కళాశాల యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రశర్మ, రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, కొడకండ్ల ఏఎంసీ మాజీ చైర్మన్ రాము, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నాయకులు రాము, రవి, యాకయ్య, స్వామి, శ్రీనివాస్, అనుదీప్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి..

పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అనపురం రాజు-శ్రీదివ్య వివాహ వేడుక శుక్రవారం సాయి గార్డెన్‌లో జరిగింది. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మృతుడి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ కవిత

చిన్నగూడూరు, మే 23 : మండలంలోని గుండంరాజుపల్లిలో సీపీఎం జిల్లా నాయకుడు గునిగంటి రాజన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్ తండ్రి బుచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం గుండంరాజుపల్లిలో జరిగిన దశదిన కర్మకు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కమిటీ బాధ్యులు నాగయ్య, కాంగ్రెస్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు హాజరై బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, ఎంబీ రమణ, వెంకటేశ్వర్లు, సాధు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాసరెడ్డి, యాల్ల మురళీధర్‌రెడ్డి, ముత్యం వెంకన్న, రాంసింగ్, ధారా సింగ్, చెన్నారెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన కవిత..

కేసముద్రం, మే 23 : మండలంలోని కల్వల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాందాటి వెంకట్‌రెడ్డి-కళావతి దంపతుల కుమార్తె మనీషా-రాఘవేంద్రారెడ్డిల వివాహ వేడుకలకు మాజీ ఎంపీ, మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట నాయకులు లింగాల పిచ్చయ్య, ముత్యాల శివకుమార్, శింగంశెట్టి యాకాంతం, చాకటి సతీశ్, చింతనూరి రమేశ్ ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల కమిటీ

జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు హరికిషన్, దేవేందర్, చిట్టిబాబు

మహబూబాబాద్ రూరల్, మే 23 : ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణంలో ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టం శంకర్, ఉపాధ్యక్షులు సమ్మయ్య రాథోడ్, అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడిగా భూక్యా హరికిషన్, ప్రధాన కార్యదర్శిగా కున్సోత్ దేవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బానోత్ కిషన్, కోశాధికారిగా గుగులోత్ చిట్టిబాబు, ఉపాధ్యక్షులుగా మంగీలాల్, రాము, కార్యదర్శులుగా అనిల్, తిరుపతి, కిషన్, కార్యవర్గ సభ్యులుగా రామచందర్, స్వామి, నాను, వీరన్న, ఆదినారాయణలను ఎన్నుకున్నారు.

రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలి

- ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- కురవి, సీరోలులో కొనుగోలు కేంద్రాల తనిఖీ

కురవి కొనుగోలు కేంద్రంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

కురవి, మే 23 : ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో జిల్లా లక్ష్యం పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశించారు. కురవి, సీరోలు మండలంలోని కొత్తూరు, అయ్యగారిపల్లి, నేరడ, కురవి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కేంద్రాల్లో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, ఇంకా రావాల్సిన ధాన్యం, మిల్లులకు తరలించిన వివరాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రవాణాలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా సంబంధిత సెంటర్ నిర్వాహకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సెంటర్ నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. గన్నీ సంచులు, టార్పాలిన్లు తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్‌లోడ్ చేసిన లారీలను అవసరం ఉన్న చోటకు వెంట వెంటనే పంపాలని, తద్వారా ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా ఉంటారని సూచించారు. హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ, లారీ కాంట్రాక్టర్స్, రైస్ మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు సంబంధిత క్లస్టర్ సిబ్బంది, అందరూ సమన్వయంతో ఉండాలన్నారు. ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాల తనిఖీ చేసి వారం రోజుల లోపు జిల్లాలోని ధాన్యం కొనుగోలు లక్ష్యం చేరుకోవాలని తెలిపారు. రైతు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వారికి డబ్బులు వెంటనే పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సహకారశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, విజయ, రాజేశ్వరరావు, పున్నం చందర్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో జిల్లా లక్ష్యం పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం, ఇంకా రావాల్సిన ధాన్యం, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు తప్పని సరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

విలువలతో కూడిన విద్యాబోధన చేయాలి

ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, మే 23 : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని హోలీ ఏంజెల్స్ పాఠశాలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు, పీడీలకు నిర్వహిస్తున్న శిక్షణను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన విధానాలకు అనుగుణంగా తన బోధనలో మార్పులు చేసుకుంటూ విద్యార్థులకు బోధించాలన్నారు. బోధనాభ్యసన సామగ్రి కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వచ్చే విద్యా సంవత్సరంలో గుణాత్మక విద్యను అందించాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో బోధించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, శిక్షణ ఆర్పీలు, టీచర్లు పాల్గొన్నారు.

అశోక్ లేలాండ్, కారు ఢీ

తప్పిన పెను ప్రమాదం

మరిపెడ, మే 23 : మండలంలోని పురుషోత్తమాయగూడెం సమీపంలోని ఆకేరు వాగు బ్రిడ్జి దగ్గర అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం, కారు ఢీ కొన్న ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ పట్టణానికి చెందిన నలుగురు పని నిమిత్తం మరిపెడకు కారులో వచ్చారు. తిరిగి మహబూబాబాద్ పట్టణానికి వెళ్తున్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లచ్చాయిగూడెంకు చెందిన 30మంది కురవిలోని శుభకార్యానికి అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనంలో వెళ్లి తిరుగుపయనమయ్యారు. ఈ క్రమంలో పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద అశోక్ లేలాండ్ డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా రావడంతో వాహనం అదుపు తప్పింది. ఆ వాహనంలో ఉన్న వారు కేకలు వేయడంతో డ్రైవర్ వాహనాన్ని అదుపులోకి తీసుకువచ్చాడు. అప్పటికే గమనించిన కారు డ్రైవర్ కారును పక్కకు ఆపినప్పటికీ అశోక్‌లేలాండ్ వాహనం కారును పక్కనుంచి గట్టిగా రాసుకుంటూ వెళ్లింది. కాగా, ఈ ప్రమాదంలో అశోక్‌లేలాండ్ వాహనంలో ఉన్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. కాగా, గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు ఆకేరువాగు వరద ప్రవాహానికి రోడ్డు కొట్టుకుపోగా తాత్కాలిక రోడ్డు వేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. సాక్ష్యాత్తు సీఎం పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద పరిశీలించి మరమ్మతులు త్వరితగతిన చేపడుతామని చెప్పారు. నేటి వరకు పనులు పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం వహించారు. దీంతో పదుల సంఖ్యలో వాహన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. తాజాగా కారు, అశోక్‌లేలాండ్ వాహనం ఢీ కొన్న ఘటన చో టుచేసుకుంది. ఈ ప్రమాదంలో ప్రాణహాని కలుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

తెగిన చెరువు కట్టలకు మరమ్మతులు చేపట్టాలి

మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్

తెగిన రావిరాల చెరువును పరిశీలిస్తున్న పులి దేవేందర్

నెల్లికుదురు, మే 23 : గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలతో మండలంలోని పలు గ్రామాల్లో తెగిన కుంటలు, చెరువు కట్టలకు మరమ్మతులు చేపట్టాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని భారీ వర్షాలతో తెగిన రావిరాల, రాజులకొత్తపల్లి చెరువు కట్టలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కట్టలు తెగి 9నెలలు గడుస్తున్నా నేటికీ మరమ్మతులు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను స్థానిక ఎమ్మెల్యేకు ఫోన్ ద్వారా తీసుకెళ్లగా ఫైనాన్స్ సమస్యతో టెండర్లకు ఆలస్యమవుతుందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం కాక ముందే మరమ్మతులు చేపట్టి రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మెపా జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్, ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య, రాష్ట్ర కార్యదర్శి తోట రమేశ్, నీరటి రాజు, చిరంజీవి, పెండ్యాల కృష్ణ తోట సురేశ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అడిగిన బ్రాండ్ ఇవ్వలేదని ఆందోళన

మద్యం షాపు సిబ్బందితో వాగ్వాదం

వైన్ షాపు ఎదుట ఆందోళన చేస్తున్న కొనుగోలుదారులు

నెల్లికుదురు, మే 23 : అడిగిన బ్రాండ్ మందు ఇవ్వడంలేదని మండల కేంద్రంలోని ఓ వైన్ షాపు ముందు కొనుగోలుదారులు ఆందోళనకు దిగిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కొనుగోలుదారులు వైన్ షాపునకు వెళ్లి తమకు కావాలసని బ్రాండ్ మందు ఇవ్వమని మద్య షాపు సిబ్బంది కోరారు. ఆ బ్రాండ్‌లేదని సిబ్బంది చెప్పడంతో కొనుగోలుదారులు షాపు ఎదుట ఆందోళనకు దిగి షాపు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. బెల్ట్‌షాపుల నిర్వాహకులకు అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని, కొనుగోలుదారులు ఎక్కువ మొత్తంలో అడిగే బ్రాండ్‌లను బ్లాక్ చేసి వాటిన బెల్ట్‌షాపులకు అమ్ముతూ, షాపు వద్దకు వచ్చిన తమకు మాత్రం ఇవ్వడంలేదని ఆరోపించారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వైన్‌షాపు షట్టర్లను మూసివేశారు.

గంజాయి పట్టివేత : ముగ్గురి అరెస్టు

అరెస్టు చూపుతున్న రూరల్ సీఐ సర్వయ్య

కురవి, మే 23 : అక్రమంగా తరలిస్తున్న 1.5 కేజీల గంజాయిని పట్టుకుని ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కురవి పీఎస్సై జీవీ కృష్ణారెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ ఎదుట ఖమ్మం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్నారు. పల్సర్ బైక్‌పై ముగ్గురు వ్యక్తులు వస్తూ అనుమానాస్పదంగా కనిపించినట్లు తెలిపారు. వాహనాన్ని ఆపి వారి వద్ద ఉన్న బ్యాగ్ చెక్ చేయగా రూ.75వేల విలువైన కేజీన్నర గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. కురవి మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన జీ చందు, ఎస్ నాగరాజు, జీ ఉపేందర్‌లను పట్టుకుని వారి వద్ద నుంచి ఒక బైక్, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. వీరి వెనుక ఉన్న వారి గురించి ఆరా తీయనున్నట్లు ఆయన తెలిపారు. గంజాయిని పట్టుకున్న పీఎస్సై కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బందిని అభినందించారు. సీఐ వెంట కురవి ఎస్సై సతీశ్, సిబ్బంది ఉన్నారు.

అప్పు డబ్బులు ఇవ్వమన్నందుకు హత్య

తానే చంపానని నిందితుడు లొంగుబాటు

నిందితులను అరెస్టు చూపుతున్న సీఐ

గూడూరు, మే23 : అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమన్నందుకు హత్య చేసిన ఘటన మండలంలో సంచలనం రేపింది. ఈ మేరకు గూడూరు సీఐ సూర్యప్రకాశ్ వివరాలు వెల్లడించారు. మండలంలోని గుండెంగ గ్రామ పరిధి తేజావత్ పంతుల్యతండాకు చెందిన తేజావత్ భద్రు (40) ఈ నెల 20వ తేదీన పని ఉందని చెప్పి ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. మరుసటి రోజు తన భర్త కనిపించడం లేదని భద్రు భార్య నీల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈక్రమంలో భద్రును తానే హత్య చేశానని ఇదే గ్రామానికి చెందిన తేజావత్ వీరేందర్ గురువారం పోలీసులకు లొంగిపోయాడు. తనకు రూ. 50 వేలు అప్పు ఇచ్చిన విషయంలో డబ్బులు ఇవ్వాలని ఇబ్బంది పెట్టడంతో ఈనెల 20వ తేదీన హత్య చేసి బావిలో పడేశామని చెప్పాడు. దీంతో పోలీసులు భద్రు మృతదేహం కోసం వెతకగా పక్కనే ఉన్న చెన్నారావుపేట మండలం ఎల్లయిగూడెం శివారులోని ఓ పాడుబడిన బావిలో మృతదేహం లభ్యమైనట్లు సీఐ తెలిపారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు హత్యలో పాలుపంచుకున్న తేజావత్ కిషన్, తేజావత్ సురేశ్, బదావత్ ఈర్యను కూడా అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. కార్యక్రమంలో గూడూరు, కొత్తగూడ, గంగారం ఎస్సైలు గిరిధర్‌రెడ్డి, కుశకుమార్, రవి, పీఎస్ఐ కోటేశ్వర్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED FEMALE TELECALLERS

jobs Apply Now!

★ Urgent Requirement for Female Tele-Callers in Corporate DSA Office Salary+Incentives etc., Job Location: Hanamkonda. Cont: +91 8886426539.
NTW-7713

CHANGE OF NAME
I, NAMPALLI RAJ KUMAR (New Name) R/o H.No. 1-2-128, RahamathNagar, Kazipet, Hanumakonda District-506003, Telangana State, Have Changed my name from NAMPELLY RAJKUMAR (Old Name), To NAMPALLI RAJ KUMAR (New Name) and Solemnly Declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నకిలీ విత్తనాల అమ్మితే చర్యలు తప్పవు

నెల్లికుదురు, మే 23 : విత్తన, ఎరువుల షాపుల్లో నకిలీ విత్తనాల అమ్మకాలు చేపడితే చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి యాస్మిన్, ఎస్సై చిర్ర రమేశ్‌బాబు తెలిపారు. వ్యవసాయ, పోలీసుశాఖల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువులు, ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అమ్మకాలు చేపట్టాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే షాపులను సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై మురళీకృష్ణ, షాపుల యజమానులు పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నర్సింహులపేట, మే 23 : మండల పరిధిలోలో లోవోల్టేజీ సమస్య పరిష్కరించేందుకు శుక్రవారం అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈ పాండు మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమం లైన్ ఇన్‌స్పెక్టర్ వీరన్న, లైన్‌మెన్ చలమయ్య, సిబ్బంది ఉన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

డోర్నకల్, మే 23 : బలపాల గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వెంకటేశ్వర్లు డోర్నకల్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ రూ.వేయి కట్టాడు. దీంతో డోర్నకల్ ఎస్‌బీఐ బ్రాంచ్ ప్రమాద బీమా చెక్కు రూ.20లక్షలను డీజీఎం ఘన్‌శ్యాం సోలంకి చేతుల మీదుగా శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రీజనల్ మేనేజర్ ఏఎన్‌వీ సుబ్బారావు, బ్రాంచ్ మేనేజరు సుధాకర్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ రీజనల్ ఇన్‌చార్జి రమేశ్, క్లస్టర్ మేనేజర్ దేవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

మహబూబాబాద్‌కు బదులుగా

కేసముద్రంలో రైళ్ల హాల్టింగ్

కేసముద్రం , మే 23 : మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో 3వ లైన్ నిర్మాణంలో భాగంగా మహబూబాబాద్‌లో హాల్టింగ్ ఉన్న 17 రైళ్లకు తాత్కాలికంగా కేసముద్రంలో హాల్టింగ్ ఇచ్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 24 నుంచి 27 వరకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఉన్న 17 రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. మణుగూర-సికింద్రాబాద్ (12746), మచిలీపట్నం-బీదర్(12749), కాకినాడ పోర్టు-లింగంపల్లి(12737), గూడూర్-సికింద్రాబాద్(12709), తిరుపతి-సికింద్రాబాద్ (12763), విశాఖపట్నం-సికింద్రాబాద్(12727), విశాఖపట్నం-మహబూబ్‌నగర్(12861), షాలీమార్ -హైదరాబాద్(18045), తాంబరం-హైదరాబాద్(12759), భువనేశ్వర్-ముంబై(11020) రైల్లు హాల్టింగ్ ఉన్నట్లు తెలిపారు. ప్రత్యేక రైల్లు ఈ నెల 24న తిరుపతి -కరింనగర్(12761), 25న చెన్నై - హైదరాబద్ (12656) ,26న కాకినాడ- షిరిడి(17206), నర్సాపూర్ -నాగర్‌సోల్(12787) 27న బెంగళూర్-లాల్‌ఖాన్ (050576), నర్సాపూర్ -నాగర్‌సోల్(12787) కొయ్యంబత్తూర్-దన్‌బాద్(03680), మచిలీపట్నం-షిరిడి(17208), 25న చెన్నై - హైదరాబద్ (12656) హాల్టింగ్ ఉన్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మారిన హాల్టింగ్ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని వారు కోరారు.

సహకార సేవలతో రైతు సంక్షేమం : ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారంలో జీలుగ విత్తనాలు పంపిణీ

బయ్యారం : రైతులకు జీలుగ విత్తనాలు అందిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారం, మే 23 : రైతు సంక్షేమం కోసం సహకార సంఘాలు సేవలు అందిస్తున్నాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బయ్యారం పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు జనములు, జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కనకయ్య హాజరై మాట్లాడారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఏడీఏ శ్రీనివాస్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయ, ఏవో రాంజీనాయక్, ఏఈవోలు తేజ, అఖిల్, రచన, సంఘ కార్యనిర్వహణ అధికారి అనూష, నాయకులు ప్రవీణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట/దంతాలపల్లి/ కురవి, మే 23 : ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న జీలుగ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవోలు వినయ్‌కుమార్, వాహిని తెలిపారు. శుక్రవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని ఆగ్రోస్ కేంద్రంలో జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ 30కేజీల బస్తా రెండున్నర ఎకరాలకు వస్తుందని, రైతు వేదిక వద్ద లేదా ఏఈవో లాగిన్ చేస్తే రైతులకు జీలుగ విత్తనాలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో 30కేజీల జీలుగ విత్తనం బస్తా రూ.1130 ఉంటే, ఈ ఏడాది రూ.2137 అమ్ముతుండడంపై రైతులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దంతాలపల్లి మండల వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ దంతాలపల్లి, బొడ్లాడ, దాట్ల రెవెన్యూ గ్రామాల రైతులకు ఆగ్రోస్-1లో, కుమ్మరికుంట్ల, వేములపల్లి, రేపోణి, గున్నెపల్లి రెవెన్యూ గ్రామాల రైతులు ఆగ్రోస్-2లో, రామానుజపురం, రామవరం రైతులకు పెద్దముప్పారం ఆగ్రోస్‌లో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సోమవారం నుంచి జీలుగ విత్తనాలు పొందవచ్చని ఆమె తెలిపారు. కురవి మండలంలో సబ్సిడీ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి గుంటక నర్సింహారావు తెలిపారు. మండల కేంద్రంలో 50శాతం సబ్సిడీతో జీలుగ విత్తనాలు ఆంధ్ర బ్యాంక్ ఫార్మర్ సర్వీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో 500బస్తాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రం(ఏఆర్ఎస్‌కే) కురవి నందు 833బస్తాలు, గుండ్రాతి మడుగు పీఏసీఎస్‌లో 334 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. కురవి, తిరుమలాపురం, మొగిలిచర్ల, మోదుగులగూడెం, కంచర్లగూడెం, నల్లెల రైతులు ఆంధ్ర బ్యాంక్ ఫార